మానస శక్తి నామ శతకము

శ్రీరస్తు

శ్రీసీతారామపరబ్రహ్మణేనమః

మానసతత్త్వరామశతకము

ఇది,

గోదావరిజిల్లా అమలాపురం తా॥ అయినాపురంగ్రామనివాసుఁడైన

రాయుడు శ్రీరామదాసుచే

స్త్రీలు, బాలురకు బోధయగునట్లు తాత్పర్యముతో చక్కఁగా
తత్త్వజ్ఞాన స్వరజ్ఞానములు కందపద్యములను
ప్రచురింపబడియె.

మొదటికూర్పు 1,000

కాకినాడ

సి. హెచ్చి. కైలాసరావు బ్రదర్సువారి
కమలా ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె.

1913.

వెల 2 అణాలు. Price 2 Annas

శ్రీరస్తు.

గ్రంథపోషకుల వంశావళి.

సీ. శ్రీరమ్యమై మహాసీమలచే తనరారు అల్లవరంబను అవనిగలదు,
బొంతువంశమునందు బొందుగా వెలసిన వెంకన్న గలఁడుమహావేద్యు-
లోడు| యితనుకాంతసాధ్వి యిలలోన నరసమ్మ పెద్దలపూజించు
సిద్ధముగనూ| అతిథిభక్తుడనుచు ఆప్తులుబల్కు-చుందురు కొండయ్య
గలడు యీతుండెడలమున | నాగమ్మయనుకాంత నలినాక్షితోడను|
సుఖియింపుచుండె సుస్థిరముగాను | పుణ్యపురుషులు సద్భక్తిపరులు
గాగ| అచ్చువేయించె శతకంబాద్యులు మెచ్చగాను.

వ|| యిట్లు వెంకన్న కొండయ్య లిరువురున్ను నిరంతరము ఆస్తిక భక్తితో గురువునకు ఆత్మంగస్థాన సద్భావంబులను చతుర్విధ శుశ్రూషలను జేయుచుండినన్ గురుడు సంతసించి నామరూప ప్రపంచంబెల్ల అనిత్యంబనియు నామరూపంబులు లేని విలక్షణ పరబ్రహ్మము నిత్యంబని తెలిసికొనుటయు యిహాముత్రార్థ ఫలభోగ విరాగంబును స్త్రీలు పుష్ప చందన వస్త్రభూషణములను తోటలు గ్రామములు భూములు ధనధాన్య వస్తువాహనములను పరలోకమందు గల రంభాది దేవతాస్త్రీల సంభోగమున్ను వమనాన్నమూత్రపురీషాదులవలె యిచ్ఛలేకపోవుటయును శమము దమము ఉపరతి తితీక్ష శ్రద్ధసమాధానము అను సద్గుణములు ఆరు గలిగియుండుటయును తీవ్రమోక్షేచ్ఛయు నైదు సాధనచతుష్టయ సంపత్తి లేనిచో జ్ఞానము కలుగనేరదని విచారించి వారిరువురున్ను జ్ఞానోదయంబుచే నిత్యము శ్రవణ మనన నిదిధ్యాసంబులు గావించుచు పెద్దలనుపూజ జేయుచున్న వారలు మరియును

కం. నిత్యము సద్గురు భక్తిని సత్యమునతో రామనామ ♦ సారము భువిలో
తత్వజ్ఞానము చేతన్ | ప్రత్యక్షము ముక్తిమార్గ ♦ పెద్దల దయతో

వీరిరువురు యిట్లప్పుడు సద్గురుభక్తిచేత అనిత్యంబగు ప్రకృతి మాయలను జిక్కక సత్యమగు అపరబ్రహ్మంబను రామనామసుధారసంబు గ్రోలుచు పెద్దలకరుణచేత ముక్తిమార్గము సులభముగా బొందుచున్నవారు సద్గుణవంతులు శాంతపురుషులు దీనసాధుల పోషకులు యిందు కొండయ్య అనువానియొక్క అనుజుండు రామస్వామి యను నామధేయముగల పుణ్యపురుషుండొకలడు, సద్భక్తుడు, దేవతాకార్య నియామకుడు, సాధులపోషకుండు సత్కార్యంబులు జేసి వెనుకను ద్రవ్యనాశనమునకు చింతించువాడు కాడు ధైర్యముకలవాడు సాహసుడు పరోపకారనియామకుడు యిట్టిసుగుణములుగల వీరలచరిత్రంబు సత్పురుషులు అందరువిని సంతసింపుచున్నారు వీరిసహాయంబుచే యీశతకంబు ముద్రింపఁబడియె.

ఇట్లు సుజనవిధేయుడు,

రాయసము శ్రీనివాసు.

శ్రీరస్తు.

శ్రీరామపరబ్రహ్మణేనమః

మానసతత్వరామశతకము

శ్రీగణనాథుని మదిలో
వేగము నుతియించి భక్త ♦ వరులకు నెల్లన్
సాగిలిపడి నేమ్రొక్కెద
బాగుగపాలింపుమయ్య ♦ పార్వతితనయా.

తా॥ శ్రీపార్వతీసుతుండైన విఘ్నేశ్వరునికిన్ని ఈభూమియందుగల భక్తశ్రేష్ఠులకు నేనుసాష్టాంగనమస్కారంబులొనర్చితిని నన్నుకృపతో బ్రోవుమని శ్రీగణాధిపుని నిత్యము మదిని ప్రార్థనజేయుచున్నానని భావము.

కం॥ శ్రీరాముని చరణంబులు
యారూఢిగమదినినెపుడు ♦ అనుదినమున నే
కూరిమితో ధ్యానించితి
నారాయణనన్నుబ్రోవు ♦ నయముగరామా. 2

తా॥ శ్రీలక్ష్మీస్వరూపురాలగు సీతాదేవిని శ్రీపరబ్రహ్మస్వరూపుండగు శ్రీరామమూర్తియొక్క పాదకమలంబులు నిర్మలజ్ఞాననిష్ఠచే సాధించంబడు నిరంతరము మహాప్రీతిచేస్మరింపుచున్నాడను. ఆపరబ్రహ్మస్వరూపుండగుశ్రీమన్నారాయణుండునన్ను రక్షించుచున్నాడని ప్రార్థన చేయుచున్నాడను గాన రామాయను అక్షరములకు భావమేమి రా అనగా కలుషములు వెలికిద్రోయుట మా అనగా అట్టికలుషములు మరల లోనికిబోకుండా కవాటము. రా అనగా పరబ్రహ్మము మాఅనగా శశ్శక్తి రా అనగా క్షేత్రజ్ఞుడు మా అనగా జీవుడు రా అనగా శివుడు మా అనగా శక్తి రా అనగా విష్ణువు మా అనగాలక్ష్మి రా అనగా బ్రహ్మ మాఅనగా సరస్వతి అందుకుపద్యాంతమందు రామాఅనియును మానసరామాయనియును రెండువిధంబులు జెప్పియుంటినిగాన అవిద్యనే మాయామనసున్ను విద్యయనే ఆత్మరాముడున్నుగూర్చి ఐక్యసంధానంబుచే మానసరామాయనియు ద్వంద్వార్థముగా సాక్షిగా వినుమని కనుమని చూడుమనిపద్య

పద్యములకు జెప్పియుంటిని గాని యీపద్యములయందు రసహీనంబై యున్నను నన్ను దూషింపక అఖరుపదం రామా రామా రామా యనుచు రామనామము నోటబలుకు చున్నమాత్రంబున సర్వపాపదుఃఖ రోగంబులు హరించుచున్నవి మీరుస్మరించగలందులకు ప్రార్థనజేయుచున్నాననిభావము॥

కం. నారాయణ గురుపదములు
మీరకమదిలోన నెపుడు ♦ మోదముతోడన్
పారాయణ మది జేసితి
దారుణిలో మ్రొక్కుచుంటి ♦ దయతో రామా. 3

తా॥ శ్రీసద్గురుండగు నారాయణయను నామాఖ్యంబుచే యీభూమియందు ప్రకాశించిన మహానుభావునియొక్క శ్రీ పదకమలంబులు విడువక హృదయంబున నిల్పి మహానందంబుచే ఎల్లప్పుడు స్మరింపగలందులకు శతకంబుగా రచించినానని భా॥

కం. ఈగురువరు దయచేతను
బాగుగయీతత్వమార్గ ♦ బడసితి నేనున్
భోగాది విషయములను
నాగురుచే తొలగిపోయె ♦ నయముగ రామా. 4

తా॥ యీనారాయణగురువర్య కృపావిశేషంబుచేతను తత్వజ్ఞానంబు సులభోపాయంబుగ గ్రహించితిని విషయభోగానుభవంబులనగా శబ్దము స్పర్శము రూపము రసము గంధము అను పంచవిషయంబులుగలవు యీవిషయంబులు గురుకటాక్షంబుచే బాగాతొలగి నశించెనని భా॥

కం. ఇలరాయుడు వంశంబున
వెలసీ శ్రీరామ దాసు ♦ యనినామముచే
విలసిల్లి భాగవతులను
తలచితి నెల్లపుడు మదిని ♦ తత్వముగ రామా. 5

తా॥ ఈభూమియందురాయుడు శ్రీరామదాసుని నామంబుచేవెలసిపరమభాగవతోత్తములకు దాసుండనై నిరతము ఆత్మయందు తత్వవిచారణంబుజేయుచున్నానని భా॥

కం. గణ యతుల ప్రాసలనే
మనమున తర్కించ లేదు ♦ మహిలోపలనే
దినమున హరిగురు భక్తిచే
మనమున శతకంబు జేసి ♦ మానసరామా. 6

తా॥ యీశతకమునకు గణములు, ప్రాసలు, యతులు కుండలగునవి విమర్శించకనే విభునిలో శ్రీసద్గురుని నిరంతరము ధ్యానించి రచించినాడననిభావము

క. తప్పొప్పు లెఱుగకుండగ
ఒప్పని శతకంబు జేసి ♦ ఓర్చెడు మీరున్
తప్పులు యుండిన దిద్దుమి
గొప్పకు నేదలతు మిమ్ము ♦ గోరితి రామా. 7

తా॥ యీశతకమునకు తప్పులు తెలియక తప్పులులేవని వ్రాసియున్నాను యిందు తప్పులుసహించిమన్నించిదిద్దగలందులకుమీఘనతనుకోరిప్రార్థనచేయుచున్నాననిభా॥

కం. తప్పొప్పులన్ని సుజనులు
ఒప్పుగ సవరింతు రిలను ♦ వసుధలో వేగన్
తప్పులు లేనిది దుష్టుడు
తప్పని తర్కించుచుండు ♦ తప్పక రామా. 8

తా॥ తప్పులయినను ఒప్పులయినను సత్పురుషులు యీభూమియందు బాగుగా దిద్దుదురు తప్పులులేకపోయినను దుర్మార్గుడు తప్పని అందరితో వాదించిమానక జెప్పుచుండునని భా॥

కం. అంచితముగ భవములనే
త్రెంచుటకును ధరణిలోన ♦ తెలసితి గురుచే
ఎంచి పరాత్పరుడను భజి
యించిన సద్గతియుగలుగు ♦ వినుమిక రామా. 9

తా॥ మెలకువతో పాపములుహరింపజేయుటకై యీభూమియందు గురుమూర్తిచే గ్రహించితిని గాన శ్రీమన్నారాయణుని ధ్యానించిన మోక్షంబువచ్చునని తెలుసుకొనుమని భా॥

కం. కూరిమితో సజ్జనులను
ధారుణిలోపూజజేయు ♦ దయతో నెపుడున్
తీరని దోషములన్నియు
పారును సేవింపవలయు ♦ పరమగురామా. 10

తా॥ ప్రేమచే సత్పురుషులను భువిలో అర్చన వందనాదులొనర్చువారికి విడువని మహాపాపంబులు సహితము విడచి పారిపోవునట గాన సజ్జనులస్నేహము మోక్షంబు లభించునని భా॥

కం. తనువును నిత్యంబనినీ
మనమున మరినమ్మిచెడకు ♦ మహిలోపలనే

ఘనముగ హరిశ్రీపదములు
మానక దలచంగవలయు ♦ మానసరామా. 11

తా॥ యీదేహము ఈప్రపంచము శాశ్వితమనియెంచి భ్రమలుబొంది నమ్మిపాడై పోకుసుమీ ఇదినిత్యంబుగాదు శ్రీమన్నారాయుణపదంబులు మరువక ధ్యానించి గొప్పయగు శాశ్వతపదంబు బొందగలవు ఓమనసాయనిభా॥

కం. పుట్టుట గిట్టుట దెలియక
పుట్టగిట్టెటిమార్గ ♦ పోడిమి దెలసీ
పట్టుము సద్గురుపదములు
గట్టిగ మదివిడువకిలను ♦ గనుమిక రామా. 12

తా॥ జన్మమృతులయొక్క మర్మము తెలుసుకోలేక మనుజులు భూమియందు అనేక పర్యాయములు జననమరణ జరావ్యసలు ప్రవాహములోబడి తల్లడిల్లుటకంటె శ్రీసద్గురుపదంబులువిడువక మనంబున నమ్మి భజించిమోక్షమార్గము గ్రహించవలయుననిభా॥

కం. యీమాయ తనువు నెప్పుడు
నేమాయకు డిలను జేసె ♦ నేర్పుతో దీనిన్
నీమాయను దెలియకనే
స్త్రీమాయలు బొంది చెడెను ♦ సిద్ధము రామా. 13.

తా॥ యీమాయాబొమ్మలను దేహములను యేమాయకుడు చేతి సృష్టింపబడి యాడింపుచున్నాడో నామాయకునియొక్క మర్మము చెలుసుకోలేక స్త్రీలభ్రమలలో జిక్కి ముఖ్యముగా పాడైపోవుదురని భా॥

కం. కామాదులు విడువనియా
పామరులకు దెలియబడునె ♦ పరమార్థముశ్రీ
రామాయని యనుదినమును
నీమముతో దలచవలయు ♦ నిజముగ రామా. 14

తా॥ కామము, రాగము, ద్వేషము, లోభము, మదము, మాత్సర్యము అనుకామ్యాదులు అరుగలవు యీఆరును విడువని తెలివిలేని మూఢునకు మోక్షమార్గంబు లభ్యంబుగాదు ఓజనులారా మనము శ్రీరామమూర్తిని నిరంతరం తదేకనిష్టచేధ్యానించి నిజమార్గము బొందగలరు ఓఆత్మరామాయని భా॥

కం. నీమహిమ దెలియజాలక
యీమహిలో మనుజులెల్ల ♦ మడియుదురెపుడున్
యీమహిని నుహిమ దెలసిన
ఆమనుజుని సాటియగునె ♦ అవనిలో రామా. 15

తా॥ ఓజగదాధారా నీమహాత్మునుదెలిసికొనక యీభూమియందు నరులువృధాగాయమపురవాసులగుచున్నారు గాన జరాయుజ, అండజ, శ్వేదజ, ఉద్భిజములు, మొదలగుసంరక్షించు మహానుభావునియొక్క మహాత్మును దెలసికొనిన నరునిసాటిభూమిలో లేరని భా॥

కం. మూడాశలుం మదిఁబోయని
వాడికిమరి ధాత్రిలోన ♦ వచ్చున ముక్తిన్
యేడింటి పైన నుండిన
వాడును యెమునికిని వశమె ♦ వసుధలో రామా. 16

తా॥ ప్రపంచమునందు దారేషణ ధనేషణ పుత్రేషణ యనుమూడు యీషణత్రయంబులు మనుజులకు సహజగుణంబులైయున్నవి యివి విడువనివారికి మోక్షంబు లభ్యంబుగాదని బుధులు వచించిరి ఏడింట పైని అనగా సహస్రారమందుహంస నివాసముచేయుచున్న మహానుభావునికి యమధర్మరాజుకు స్వాధీనముగాడని భా॥

కం. అష్టమదంబుల నెల్లను। నష్టముగా జేసెనేని ♦ నయముగ యోగిన్
శిష్ట హరిపైనివిడువని। శిష్టజనులగాంచుభువిని ♦ సిద్ధము రామా.

తా॥ అష్టమదంబులనగా కులమదము శీలమదము ధనమదము రూపమదముయౌవనమదము విద్యామదము రాజ్యమదము తమోమదము అను అష్టమదంబులు గలవు యీయష్టమదంబులు విడువనివాడు మేలైన యోగికానేరడు యీభూమియందు శ్రీసద్గురునియందు దృష్టివిడువని మహానుభావుని సాధుజనులందరు సేవించి బాగాస్తోత్రముచేయుచున్నారని భా॥

కం. మూడక్షరముల చేతను
మెండుగ నాదంబు గల్గె ♦ మేలిమితోడన్
మండలమున యిది దెలసిన
దండిగ యోగనిరి బుధులు ♦ ధరలో రామా. 18

తా॥ మూడక్షరములనగా అకారము ఉకారము మకారము అను మూడక్షరములు గలవు అకారము నాదము ఉకారము బిందువు మకారము కళ యీనాదు బిందుకళలే బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అకారము ఉకారము మకారము మూడునుకూడి ఓంకారమాయెను యీఓంకారమే పరబ్రహ్మస్వరూపము అట్టిపరబ్రహ్మస్వరూపాను సంధానంబు బొందిన మహానుభావుని గొప్పయోగియని భూమియందుబుధులు బల్కిరని భా॥

కం. దశవిధ నాదంబులను
విశదముగను దెలసియోగ ♦ విధమెరుగవలెన్
వశమవును ధాత్రిలోపల
కుశలముగను యుండుయోగి ♦ కూర్మితో రామా. 19

తా॥ పదినాదంబులు అనగా చిణీ నాదము, చిణిచిణీనాదము, ఘంటానాదము, శంఖనాదము, వీణానాదము, తాళనాదము, వేణునాదము, భేరీనాదము, మృదంగనాదము, మేఘనాదము, అను పదితెరంగులైన ఓంకారధ్వనులు శ్రీగురునాథగేశంబుచే స్పష్టముగా యెరిగి యోగములయొక్క సంగతి గ్రహించినయెడల భూమియందు స్వాధీనమై క్షేమముగా యున్నటువంటి మాని ప్రీతితో వినుచుండునని భావము-

కం. కాయము నిత్యంబనుచును
మాయలలో బడియు ధాత్రి ♦ మడియుటకంటె
బాయక నిను మదినిల్పిన
మాయలలో బడయ వశమె ♦ మానసరామా. 20

తా॥ యీదేహము శాశ్వతమని మనుజులు సంసారాంధకారంబను ఇంద్రజాలంబను ప్రపంచంబున చచ్చుటకంటె ఓరామా నిన్ను విడువక మనస్సులో ధ్యానించినయెడల సంసారాంధకారంబగు యింద్రజాలమునకు స్వాధీనము గాడని భావము.

కం. మూలాధారమునందును
వాలాయము విఘ్నపతియు ♦ పరదేవతయై
పాలవును ఆరువందలు
మేలిమిగను దెలియు మదిని ♦ మేదినిరామా. 21

తా॥ గుదస్థానము ఆధారచక్రము యెరుపువర్ణము వ, శ, ష, స, అను నాలుగు దళంబులచే గణాధిపతి అధిపతియై ఆరువందలు అజపము అవుచుండును భూమియందు మెలకువచే హృదయంబున గ్రహించుమని భావము

కం. స్వాధిష్ఠ మనగ మేహన
అధిదేవత అజుడు అందు ♦ అమరుచునుండెన్
యిదియోగులకును దెలియును
పదిలముగను ఆరువేలు ♦ పరమగురామా. 22

తా॥ స్వాధిష్ఠానము, మేహనము, ఎరుపువర్ణము, బ, భ, మ, య, ర, ల, అను ఆరుదళంబులు గలిగి బ్రహ్మ అధిపతియై ఆరువేలు భాగమవుచుండును యిదిమానులు యెరుంగుదురని భా॥

కం. మణిపూరకంబునందును
ఘనుడగు యీయాది విష్ణు ♦ ఘనదేవతయై
గనుగొనుము ఆరువేలును
వినయంబుగ అజపమందు ♦ వినుమిక రామా. 23

తా॥ మణిపూరకము నాభిస్థానము, రత్నచాయ, డ, ఢ, ణ, తథ, దధ, న, పఫ, అను పదిదళంబులచే విష్ణు అధిపతియై ఆరువేలు అజపమును శాంతముగా విమర్శించి తెలుసుకొనవలయునని భావము.

కం॥ హృదయము అనాహతంబగు
విదితముగను రుద్రుడచట ♦ వెలసెను గనుమీ
యిదిగాంతురు వేదాంతులు
పొందుగ ఆర్వేలు అజప ♦ మందురు రామా. 24

తా॥ హృదయము అనాహతము బంగారువర్ణము కఖ, గఘ, ఙ, చఛ, జఝ, ఞ, టఠ, అనుపన్నెండు దళంబులు కలిగి రుద్రుండు అధిపతియై ఆరువేలు అజపమువుచుండు నని వేదవేదాంతులు బల్కిరని భావము.

కం. కంఠమును విశుద్ధంబును । కొంటులకును దెలియబడునె ♦ కోరికదీరన్
బుటువలె జీవుడందును। వింటివ వెయ్యజపమందు ♦ వినుమిక రామా

తా॥ కంఠము విశుద్ధస్థానము జ్యోతి స్వరూపమై అఆ, ఇఈ, ఉఊ, ఋౠ, ఌౡ, ఏఐ, ఓఔ, అం, అః అను పదియారు దళంబులు గల్గి జీవాత్మస్థానముగా నొప్పును కపటాత్ములు గ్రహించలేరని భావము.

కం. ఆజ్ఞేయుడు పాలమున
ప్రజ్ఞేయము నొందెశివుడు ♦ అధిదేవతయై
సుజ్ఞానముచే దెలసిన
అజ్ఞానము బోయివెయ్యి ♦ అజపము రామా. 26

తా॥ కపాలము ఆజ్ఞేయస్థానము రత్నకాంతిచే హం, క్షం, అనురెండు దళంబులు గల్గి పరమాత్మస్థానము యీశ్వరుండు అధిపతియై వెయ్యిఅజపమూ మండును సుగుణముగు తెలివిచే దెలసినవారికి అజ్ఞానముగు చీకటి తొలగునని భావము.

కం. సాహస్రారము గురువాసము
హంసంచారంబుచేత ♦ అజపము వెయ్యన్
హింసాదులన్ని బోవును
హంసను మరిదెలసికొని ♦ ఐక్యము రామా. 27

తా॥ గురుస్థానము సహస్రారము వేయిరేకులు కలిగియుండును ఆత్మారాముండును గురునకు వెయ్యఅజపమగుచుండును యీహంసయొక్క సంచారంబుచేత గలుగుచుండును. జీవపరమాత్ములయొక్క ఐక్యసంధానము శీఘ్రమున బాధలు తొలగునని భావము.

కం. యీడాపింగళచేతను
గూడిరువదివెయ్య ఒకటి ♦ షష్టిశతముల్
వేడుకతో దినదినమున
నాడెముతో తిరుగుచుండు ♦ నయముగ రామా. 28

తా॥ యిడా, పింగళ కలుసుకొని యిరువదిఒక్క వెయ్యి ఆరువందలు క్రమప్రకారముగా ప్రతిరోజునూ అజపగాయుదురని భావము.

కం. యేడింటిని దాటినవానికి। నాదంబగు స్వర్గమార్గ ♦ నయముగ దొరకున్
జోడును గూడితె మరియిక। రాశిలలో కైవల్యయోగి ♦ రంజిత రామా.

తా॥ ఆధార, స్వాధిష్ఠ, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ, సహస్రార, అనుసోపానమ్ములు యేడుగలవు. యీమెట్లు దాటిన మహానుభావునికి శ్రేష్ఠంబగు త్రోవ లభ్యమగును. రెండు జతగా జీవాత్మ పరమాత్మలు కలసుకొనిన మాత్రంబున యీభూమియందు మరితిరిగిపుట్టక మహానందంబగు పదవిని బొందునని భావము.

కం. యెన్నాళ్లు గురుపదంబులు
మన్ననతో పూజజేసి ♦ మహినీయోగం
తిన్నగ తెలసినవారికి
యెన్నటికిని చేటులేదు ♦ వేడ్కతో రామా. 30

తా॥ అనేక రోజులు ఆచార్యుని పాదపద్మములు గానముతో అర్చన వందనాది పూజలొనర్చి యీభూమియందు సాంఖ్యము తారకము అమనస్కము అనుయోగంబులు నిధానముచే గ్రహించినవారికి యెప్పటికి నాశనము నొందక మహానందంబుగా నుందురని భావము.

కం. మాయాసంసారంబును
రోయక యిక ముక్తి లేదు ♦ రూఢిగ వినుమా
కాయకు సద్గురుపదములు
కాయము సుస్థిరము గాదు ♦ కనరా రామా. 31

తా॥ మాయగు సంసారంబను అంధకారంబగు చీకటి విడువక ఉత్తమాశ్రమలు బొందుమంటు మనుజునకు మోక్షంబు లేదు యీదేహ మశాశ్వతంబని నిజముగా గ్రహించి శ్రీమన్నారాయణ పాదారవిందంబులు విడువక ధ్యానించుమని భా॥

కం. చింతలు లేనిక మార్గము
పంతముతో వలసినేని ♦ పాపములనీ
చెంతకు రానీక యెప్పుడు
కాంతను మదవతియు చెలిను ♦ కనుమికి రామా. 32

తా॥ [illegible] పరమమార్గము [illegible] ధ్యానించుచున్న సేవించుచుండు [illegible] కామ్యాదులు [illegible] భా॥

కం. లోకాతీతునియందును। ప్రాకటముగజననమొందె ♦ యాకాశంబుౝ
యాకాశంబునవాయువు। తేజువతో బుట్టెనయ్య ♦ తెలియుమురామా

తా॥ యీప్రపంచమునకు అంతరాత్మస్వరూపుండగునిరంజనుండగు మహాదేవుండొక్కడేగలడు ఆదేవునివలన ఆకాశము ఆకాశమువలన గాలియుపుట్టెననిగ్రహించవలయునని

కం. వాయువువలనను తేజము
వాయువు తేజంబువలన ♦ వసుధలో జలముౝ
బాయక యీ జలమందున
న్యాయముతో భూమిపుట్టె ♦ నయముగరామా. 34

తా॥ ఆగాలివలన అగ్నియు అగ్నివలన జలము జలమువలన భూమియు విస్తీర్ణముగౌనవనియు యదార్థముగా బాగుగా పుట్టెనని భా॥

కం. యీపంచభూతములచే
యీప్రకృతియయ్యె నేని ♦ విరంబుగనే
యీపంచభూతములచే
యీప్రకృతిలయమునొందు ♦ వినుమికరామా. 35

తా॥ పంచమహాభూతములచేతను బ్రహ్మాండముపుట్టెను యీపంచభూతములచేతను బ్రహ్మాండము వృద్ధిబొందుచున్నది యీభూతములచేతను యీప్రపంచంబు లయంబునొందుచున్నది యీభూతములయందే క్రీడింపుచున్నవని జ్ఞానముచేతగ్రహింపుమనిభా॥

కం. యీభూతములచే దేహము
నిబిడీకలితమయ్యెసూక్ష్మ ♦ రూపంబుగనే
యీభూతములచే కాయము
యీభూమి జగంబులయ్యె ♦ వినుమికరామా. 36

తా॥ యీపంచ మహాభూత వికారమైన దేహమునందుండి పంచభూతములు సూక్ష్మరూపంబుతో ప్రవర్తింపుచున్నవి యీ దేహమును యీభూమండలమునందు ప్రపంచము నయ్యెనని పెద్దలుబల్కిరని భా॥

కం. యీ దేహమందు నెప్పుడు। ఆదిత్యునివలెనుహంసా ♦ అనుదినమందుౝ
ఆధారముదశనాడులు। యీ దేహమునందునుండు ♦ వినుమికరామా.

తా॥ యీశరీరమందు స్వరోదయమనెడు హంసయొక్క సంచారంబు సూర్యునివలెను ప్రతిరోజున తిరుగుచుండును శరీరమందు డెబ్బదిరెండువేల నాడులుగలవు యీనాడులలో ముఖ్యనాడులు పది గలవు శరీరమందు ఆశ్రయించియున్నవి అవి యేవనగా యిడ పింగళ సుషుమ్న గాంధారి హస్తి జింహ్వ పూష యశస్విని అలంబష కౌహూశంఖినీ అను పది నాడులుకలవు యీవిధముగా గ్రహించుమని భా॥

కం. యీనాడులలో ముఖ్యము
యేనాడులువృత్తమంబా ♦ యేర్పడమగునీ
యానాడులు మూడింటిని
మనుజులకును దెలియవశమె ♦ మానసరామా. 38

తా॥ యీనాడులలో శ్రేష్ఠంబగు నాడులును వర్ణించి చెప్పెదను మూడునాడులు గలవు యీమూడునాడులు మనుజులకు సాధ్యంబు కాదని భా॥

కం. యీడాపింగళనాడియు
పోడిమితో మధ్యశుషుమ్నా ♦ నాడియునుండెన్
జూడుము నాడులమహిమను
నాడులచే కాలమయ్యె ♦ నయముగరామా. 39

తా॥ యీడనాడి పింగళనాడి సుషుమ్ననాడి యను మూడునాడులు గలవని తెలియుము యీనాడులు సామర్థ్యంబుచే కాలక్రమంబు జ్ఞానము బాగుగా నగునని భా॥

కం. యీడనడి ఓమభాగము
నుండెను దక్షిణముగాను ♦ పింగళనాడిన్
రెండింట మధ్య సుషుమ్నయు
మెండుగ మదిదెలియవలయు ♦ మేదినిరామా. 40

తా॥ యీడనాడి ఎడమభాగమందును పింగళనాడి కుడిభాగమందును రెంటినడుమను సుషుమ్ననాడియును దిట్టముగ భూమియందు మానవులు మనస్సులో గ్రహించవలెనని

కం. గాంధారివామనేత్రము। యీదక్షిణమందుహస్తి ♦ జింహ్వాయునాడుల్
యిదివామకర్ణమున నే। యందునుపూషయశశ్వి ♦ యెన్నుమురామా.

కం. ఆసనమందు అలంబుష। భాసురలింగమున కుహూ ♦ యన్నునాడిన్
వాసిశంకినినాడియు। వశమే యీమూలస్థాన ♦ వసుధలో రామా. 42

తా॥ గాంధారినాడి ఎడమకంటియందును హస్తిజింహ్వాయను నాడులు కుడికంటియందును పూషయను నాడి కుడి కర్ణముయందును యశశ్విని యను నాడి యడమకర్ణముయందును ఆసనమందు అలంబుషయను నాడియును కుహూయను నాడి లింగదేశమునందును శంకినీయను నాడి మూలస్థానమునందును యీప్రకారముగ దేహమందు సంచరించుచున్నవి స్వరజ్ఞానవేత్తలు భూమియందు వశించిరని భా॥

కం. యీదశనాడులు యెప్పుడు
ఇవ్విధముగ సంచరించు ♦ వివరించితినీ

యీాదశనాడుల మహిమను
మధిదెలసిన యోగియంౘడు ♦ మానసరామా. 43

తా॥ పది నాడులు అనగా యీడ పింగళ సుషుమ్న గాంధారి హస్తి జింహ్వా పూష యశశ్విని అలంబుష కుహూ శంకినీ అను నామంబులచే దేహమందు ఆశ్రయించి యున్నవి యీపదినాడులు గ్రహించిన వాని మహానుభావుండని భా॥

కం. దశవాయువులను దెలియుము। విశదముగా ప్రాణపాన ♦ విధమీా శూానీ
వశముసమానవుదానం। కౌశలముగా వ్యాననాగ ♦ కూర్మమురామా

కం. కృకరము దేవదత్తమును। ప్రాకటధనంజయంబు ♦ పేర్మితోగనుమీా
లోకములీ నామములచే। యేకస్థితిగానునుండు ♦ యెన్నుమురామా.

తా॥ దశవాయువులు అనగా ప్రాణము అపానము సమానము ఉదానము వ్యానము నాగము కూర్మము కృకరము దేవదత్తము ధనంజయము అను పృధివియందు పది నామంబులు గల వాయువులు ఒకటేవిధముగా దేహమందు ప్రాణవాయువులు సంచరించుచున్నవని గ్రహించుమని భా॥

కం. ప్రాణము హృదయమునందును
పానముగుదమండలమున ♦ నుండునునెపుడు
సమానమునాభీదేశ
ఉదానము కంఠమునునుండు ♦ ఉర్వీలోరామా. 46

కం. వ్యాన శరీరములందును
మానక అంతటనునుండు ♦ మరి యెల్లపుడుక
యేనీవాయువులెల్ల
ప్రాణావాయువులుసుమ్మీ ♦ పేర్మితోరామా. 47

తా॥ యీపదివాయువులలో ప్రాణవాయువు హృదయమునందును అపానవాయువు గుదమండలమునందును సమానవాయువు నాభీదేశమందును ఉదానవాయువు కంఠమధ్యమునందును వ్యానవాయువు శరీరములయందు వ్యాపించియుండును యీవిధముగా ప్రాణాధిపంచ వాయువులు దేహమందు నివసించియున్నవి ఆశక్తిచే విచారించి జూడవలయునని భా॥

కం. నాగుద్గారమునందును
వేగము ఉన్మీలనమున ♦ కూర్మమునుండుక
బోగాత్ముతమున క్రుకరము
భోగాములు బాసిగనును ♦ బొందుగరామా. 48

కం. దేవదత్తము విజృంభణ। భానంబున నుండు నెపుడు ♦ బరికింపంగా
సీవుగను యీధనంజయు। సానైనను విడువదయ్యా ♦ సత్యము రామా.

తా॥ నాగవాయువు ఉద్గారమునందును కూర్మవాయువు ఉన్మీలనమందును కృకరవాయువు క్షుతమునందును దేవదత్తవాయువు విజృంభణమునందును ధనంజయవాయువు సర్వవ్యాపియగు చచ్చినవానినికూడా విడువక భస్మమగువరకు ఉండునని తెలియును యీవాయువులు జీవరూపముగలవై దేహమందు తిరుగుచుండును మదిని విషయభోగంబులు వదలి విచారణ చేయుమని భా॥

కం. వాయువులు దేహమందును
బాయక నెపుడూర్ధ్వాధో ♦ భాగములందున్
యీయెడను సంచరించును
కాయమునను తిరుగుచుండు ♦ గనుమిక రామా. 50

తా॥ యీప్రాణాది దశవాయువులు శరీరమందు విడువక యెల్లప్పుడు పైకీ క్రిందికి శరీరమందు తిరుగుచుండునని గ్రహించుమని భా॥

కం. యీడాపింగళయందును
నడుమున నుండెను సుషుమ్న ♦ నాడియు నెపుడున్
యీడనగను చంద్రుండును
కుడిపింగళ సూర్యనాడి ♦ కూర్మితో రామా. 51

తా॥ యీడాపింగళయను నాడులకు మధ్య సుషుమ్నయను నాడిగలదు యీడ అనగా చంద్రనాడి పింగళనాడి యనగా సూర్యనాడి మధ్యనాడియనగా సుషుమ్న నాడియని కూర్మనాడియని ప్రీతిచే తెలియవలెనని భా॥

కం. హాకారనిర్గమనియును। సాకారము వాయువనుచు ♦ సాటిరి బుధులున్
హాకారము శివరూపము। సాకారము శక్తియనిరి ♦ సత్యము రామా.

తా॥ హాకారము సాకారము అని రెండువిధములు అందు హాకారము నిర్గమమునందును సాకారము వాయు ప్రదేశమునందును యున్నవి హాకారము శివరూపముతో నున్నది సాకారము శక్తియనియును నిజముగ ఋషులు బల్కిరని భా॥

కం. చెంద్రుండు శక్తిరూపుడు
పొందుగ వాంభాగమున ♦ ప్రవహించుండున్
యిందుగను యీశ్వరుండును
యీదక్షిణమున్ ప్రకాశ ♦ విధముగ రామా. 53

తా॥ చెంద్రుండు శక్తిస్వరూపముతో వామనాడిని ప్రవహింప జేయుచున్నాడు యీశ్వరుండు దక్షిణనాడి ప్రవాహకుండై దివాకర రూపముతో నున్నాడుగనుమని భా॥

కం. యిాడమృత రూపంబై ।పోడిమిజగత్తునెల్ల ♦ పోషించునదై
జూడుమ రవిచె జగంబునునాడిచెయిల పుట్టెనయ్యా ♦ నయముగ రామా.

తా॥ వామభాగమందు ప్రవహించునాడి యిాడనాడి అమృతరూపమైనదియనియు నుజగత్తును పోషించుచున్నదియును కూడా వగును దక్షిణభాగమందు ప్రవహించునాడి పింగళనాడి సర్వకాలములయందును జగత్తుపుట్టించుచున్నది దెలియుమని భా॥

కం. మధ్యసుషుమ్నానాడియు
ఇద్ధరణీ క్రూరమైన ♦ విషనాడియగుచ౯
బుద్ధిచే దెలియుము నీవిక
మొద్దులకును నాడులొశమె ♦ ముదముతో రామా. 55

తా॥ యిాడ పింగళయను నాడులకు నడుమనాడి సుషుమ్నయను నాడికలదు ఆనాడి క్రూరనాడియనియును విషనాడియనియును పెద్దలు బల్కుదురు మనస్సుచేత గ్రహించవలెను బుద్ధిహీనులకు నాడులు స్వాధీనముగావని భా॥

కం. స్త్రీనాడి చెంద్రుడనియును
ఘనముగ సూర్యుండు పురుషుగా ♦ గనుగొనుమిా
స్త్రీనాడి గౌరవర్ణము
వినుమిక యిాకృష్ణరవియు ♦ విధమిా రామా. 56

తా॥ చెంద్రుడు స్త్రీనాడియనియును సూర్యుడు పురుషనాడియనియును తెలియవలయును చెంద్రుడు గౌరవర్ణమనియును సూర్యుడు కృష్ణవర్ణమనియును చెంద్రనాడి ప్రవాహముచేత సౌమ్యకార్యములు చేయదగినవని ఆకర్ణింపుమని భా॥

కం. రాత్రిని చెంద్రస్వరమును।నీతిగనడిపించుచుండు ♦ నియముగ యోగి౯
సూత్రముచేర వినాడిని।భూతలమున పగటియందు ♦ బుధులకు రామా.

తా॥ రాత్రియందు చెంద్రస్వరమును పగటివేళయందు సూర్యస్వరమును తిన్నగా నడిపించు అభ్యాసకుండు యోగియని బుధులుబల్కిరని భా॥

కం. సూర్య స్వరమునుచేతను
సూర్యుడు బంధింపబడును ♦ సుస్థిరముగనూ
ధర చెంద్ర స్వరముచేతను
మరి చెంద్రుడు బంధనంబు ♦ మానసరామా. 58

తా॥ సూర్యస్వరముచేతను సూర్యుడు బంధింపవచ్చును చెంద్రస్వరముచేతను చెంద్రునిబంధింపవచ్చును పగటివేళ సూర్యుడు లాభమనియును చెంద్రుడు రాత్రివేళలాభమనియును యిాక్రియను దెలసినవారికి ముల్లోకములు స్వాధీనమగునని భా॥

కం. చెంద్రుని మార్గముచేతను
ఉదయంబౌచుండు నెపుడు ♦ యుర్వీస్థలిలో
అందంబుగ సూర్యునిచే
డెందంబున హస్తమించు ♦ దెలియరరామా. 59

తా॥ చెంద్రునిమార్గముచేతను వుదయమౌచుండును సూర్యునిమార్గముచేత అస్తమయమునగును గుణసంఘాతమగు విపరీతము మనస్సున గలుగునని భా॥

కం. గురుశుక్రులబుధసోములు|వారంబులశుక్లపక్ష ♦ పదినములందున్
తీరుగవామననాడిని, జేరినశుభకరముసుమిత్ర ♦ జగతిలోరామా.

తా॥ గురువారము శుక్రవారము బుధవారము సోమవారములయందును శుక్లపక్షతిథులయందు చెంద్రస్వరము బాగుగా ప్రవహించినయెడల శుభకరమునని నిజముగా దెలియుమని భా॥

కం.శనిఅంగారుకులయందును|ఘనముగయీకృష్ణపక్ష ♦ ఘనతిథులందున్
దినదినముసంచరించును|మనమునదక్షిణమునుండు ♦ మానసరామా.

తా॥ శనివారము మంగళవారము ఆదివారములయందును కృష్ణపక్షము మొదలుగాగల గొప్పతిథులయందును ప్రతిరోజున సూర్యనాడిసంచారము మిక్కిలి శుభకరములనియు మనస్సున యోచించవలయునని భా॥

కం. పంచీతత్వములందును
మించకయీ చెంద్రసూర్య ♦ ముదముతో నాడుల్
అంచితముగ నుదయించును
పంచును పరహంసలకును ♦ పాలగురామా. 62

తా॥ ఆకాశతత్వము వాయుతత్వము అగ్నితత్వము జలతత్వము భూతత్వమనుఅయిదుతత్వములు గలవు యీతత్వములు చెంద్రసూర్య నాడులయందు తిరుగుచుండును హంసస్థానాధిపతులకు భాగమౌచుండునని భా॥

కం. రెండున్నర గడియలలో
మెండుగ యీపంచతత్వములు ♦ వుదయించున్
దండిగ నొక నాడియందును
ముందుద్భవ మగుచునుండు ♦ ముదముతో రామా. 63

తా॥ రెండున్నరగడియలలోపల క్రమముగా అయిదుతత్వములు వుదయమౌచుండును బలీయముగ ఒక్కొక్క నాడియందు అయిదుతత్వములయొక్క వుత్పత్తి గలుగునని జ్ఞప్తియుంచవలయునని భా॥

కం. అహోరాత్రులమధ్యము
మహిమేపదిరెండు సంక్ర ♦ మణములు కలిగెన్
అహిగనుమీ వృషకర్కట
మహికన్య మకరివృశ్చి ♦ మీనము రామా. 64

తా॥ అహోరాత్రులయొక్క మధ్యమందు పన్నెండు సంక్రమణములు కలవని యెరుంగవలయును నిశాకరునియందు వృషభ కర్కట కన్య వృశ్చిక మకర మీనంబులు వుదయించుచుండును దెలియుము. భా॥

కం. విను సింహాతులకుంభా
ధనస్సుమేషంబు మిథున ♦ దక్షిణమందున్
అనుదినము వుదయమయ్యెను
మనమున దెలియంగ శుభము ♦ మానసరామా. 65

తా॥ ఆకర్ణింపుమా సింహ తులా కుంభా ధనస్సు మేష మిధునలు దక్షిణోదయము నందు వుదయించి శుభాశుభ నిర్ణయములను యెల్లప్పుడుమనస్సున తెలియదగినదని భా

కం. పూర్వోత్తరముల యందును
కోరికతో చెంద్రుడచట ♦ కూడి వసించెన్
మరిపశ్చిమ దక్షిణముల
సూర్యుండున్నాడు దెలియు ♦ చూడుము రామా. 66

తా॥ తూర్పు వుత్తరములయందు మహాసంతోషముతో చెంద్రుడున్నాడనియును పశ్చిమ దక్షిణములయందు సూర్యుడున్నాడనియును మరియు దక్షిణనాడి ప్రచారము గలుగుచుండగా పశ్చిమ దక్షిణములకు పోగూడదనియును వామనాడీ ప్రచారముచేత తూర్పు వుత్తరములకు పోగూడదు పోయినయెడల శత్రుభయమును అవస్యముగా మృత్యువు కలుగునని భా॥

కం. సూర్యోదయ కాలంబున
సూర్యుడు ప్రవహించెనేని ♦ సుభమొదిల్లున్
ధర చెంద్రుని కాలంబున
నిరతము చెందుడింను శుభము ♦ నిత్యము రామా. 67

తా॥ సూర్యోదయంబున సూర్యనాడియును చెంద్రోదయంబున చెంద్రనాడియు గలిగినేని సర్వకార్యములు సిద్ధించుచున్నవి పాత్రిరగ్ధ్యాహ్న కాలములయందు చెంద్రుడును సాయంకాలమందు సూర్యుడును ప్రవహించుచుండును యీవిధముగా యుండెనేని జయలాభము గలుగును విపరీతమయ్యెనే విహానలము నిత్యము శుభకరమని భా॥

కం. యాత్రా దానములందున్। క్షేత్రంబులయందుబీజములుచల్లుటయున్
శాంతియు శంఖస్థాపన। మతిశుభకర యీడనాడి ♦ మానసరామా.

కం. వస్త్రాలంకారంబులు। సుస్థిరమౌ గృహనివాస ♦ సుభముహూర్తములన్
ప్రస్తుతముధ్వనిగజాశ్వము। శాస్త్రములనుయీడనాడిక్షేమము రామా

కం. నృత్యాదిగీత వాంద్యా। పాతకములు దలచకుండ ♦ భగవంతునిప్రై
నీతిగ హరిగురుపూజలు। నుతిశుభకర యీడనాడి ♦ మానసరామా

తా॥ యాత్రాదులయందును, దానములయందును, భూములయందు విత్తనములు చల్లుటయును, శాంతికర్మలు జేయుటయును, గృహనిర్మిత శంఖుస్థాపన జేయుటయును, నూతనవస్త్రభూషణములు ధరించుటయును, నూతనగృహప్రవేశమున్ను వివాహ శుభముహూర్తములయందును, వాపీకూప తటాకాదుల యందును, ధ్వనిగజాశ్వములను గృహంబునకు తీసుకవచ్చుటయును, నెక్కుటయును, శాస్త్రవిచారణంబు జేయుటయు, విద్యారంభాదికార్యములయందును, బంధుదర్శనము నందును, మంత్రసాధనము నందును, పరోపకరణమునందును, నృత్యగీతాది వాద్యములయందును, పాతకములు నశించుటయందును, భగవంతుని ధ్యానించుటకును, గురుమూర్తికి పూజకుస్తోత్రములు జేయుటయు, మొదలుగాగల శుభకార్యములన్నియు చంద్రనాడి ప్రచారము ప్రశస్తమయినదగుచున్నది. సకల కార్యములు చంద్రనాడిచేత సిద్ధించుచున్నవని భావము.

క. భూతాదికమ్ములు మొదలగు గత్వాభ్యాసంబుయంత్రమంత్రములన్
భూతము శౌర్యములన్నియు ధాత్రిసిసూర్యుండుశుభము వయతో రామా

క. వైద్యములిఖిలేఖనములుయుద్ధముభోగంబుగొప్పయుపనులుయందున్
విద్యలుభోజ్యములందునుమొదలగునవి సూర్యనాడి ♦ మదిగనురామా

క. దానముస్త్రీభోగములనుపానముసుర మొదలగునవి ♦ పశువిక్రయమున్
ధ్యానముయోగములందునుమానకసూర్యుండు శుభము ♦ మానసరామా

తా॥ భూతములు మొదలగునవి నిగ్రహించుటయు, గత్వాభ్యాసంబును, గొప్ప యంత్రతంత్రమంత్రములున్ను, ద్యూతము శౌర్యము ధైర్యమున్ను లిఖిలేఖనములున్ను మారణమున్ను యుద్ధమున్ను భోగమున్ను గొప్పకార్యములు జేయుటకు ఆలోచించుటయును, కఠినములగు విద్యలను కఠినపానములు జమువుటయును, పదార్థములు భుజించుటయును, దానము జేయుటయును స్త్రీసంభోగము జేయుటయును, సురాపానము మొదలగునవి జేయుటయును, పశువులు విక్రయించుటయును, వ్యవహారము జేయుటయును, నిర్గుణధ్యానము జేయుటయు యోగసాధన జేయుటయు రాజదర్శనము జేయుటయుమోహన స్తంభనవుచ్చాటన, వశ్య, ఆకర్షణ విద్వేషణ మొదలగునవి సూర్యనాడి ప్రచారము మహాశుభకరములు అని తెలియవలయునని భావము.

కం. నిమిషము వామనాసికనిమిషము దక్షిణమునందు ♦ నిలిచినదీనా
యానాడిసుషుమ్న నిలను మానసమున కార్యములుచేయనువిషము ♦ మానసరామా

తా॥ క్షణము వామననాశికమందును క్షణము దక్షిణనాసికమందు ప్రివర్తించు నాడిసుషుమ్నననియును యీసుషుమ్నాడి యందుసర్వకార్యములునాశనముగలుగునని భా॥

క.యీమధ్య నాడియందునునీమముతో అనలుడందు ♦ నిజముగనుండెక్
వేమారు కార్యములనుయీమహిలో జేయతగదు ♦ వినుమిక రామా,

తా॥ మధ్యనాడియందు అగ్నిదేముడు నిష్టచే యదార్థముగా యున్నాడు చూడవలయును - మాటిమాటికి యీభూమియందుశుభములుచేయతగదు, సుషుమ్న నాడియందు సూర్యనాడిప్రవహించు సమయమందు శాపముగాని వరముగాని నివ్వవలయును. అట్లు కాదేని విపరీతమగునని గ్రహించుమని భావము.

కం. యీతత్వ పంచకములను యేతత్వాతీతునందు ♦ యేర్పడమయ్యెన్
ఆతత్వములచే లీనము భూతత్వాపంచమిదియు ♦ భువిలో రామా.

తా॥ యీతత్వములు అయిదును యేతత్వజ్ఞానియగు మహానుభావునిచేత సృష్టింపబడి అంతరాత్మస్వరూపుండై యీతత్వములను కాలక్రిమంబుచే నడిపించు చున్నాడో యీప్రిపంచంబంతయు యీపంచతత్వములచేత నాశనము గలుగజేయుచున్నాడని భా

కం. జలతత్వ శ్వేతవర్ణము। ఇలపచ్చన అగ్ని ♦ రక్తవర్ణము కలదై
నీలజీమూతవాయువు। గలదగు సర్వవర్ణగగన ♦ గనుమిక రామా

తా॥ జలతత్వము తెల్లనివర్ణమనియును భూతత్వము పచ్చనివర్ణమనియును అగ్నితత్వమురక్తవర్ణముకలదనియును వాయుతత్వము నీలజీమూతవర్ణము కలదనియును ఆకాశతత్వము అనేకవర్ణములు కలదని గ్రిహించవలయునని భావము

క.స్కందద్వయమునుఅగ్నియుపాదాంతముజలము ♦ మస్తకమునాకాశం
బొందుగనాభినివాయువుమందును జానువులభూమి ♦ మానస రామా.

తా॥ స్కందద్వయమునందు అగ్నితత్వమున్నూ, పాదములయందుజలతత్వమున్నూ, మస్తకమునందు ఆకాశతత్వమున్నూ నాభియందు వాయుతత్వమున్నూ జానువులయందు భూతత్వమున్నూ యీప్రకారముగా దేహమందు పంచతత్వములు యున్నవని భా॥

కం, జలము కషాయరసంబై।ఇలమధురముకటురసంబు ♦ విశమిాగగనం
కలదగు తేజ సుతీక్ష్ణం।శూలికి ఆమ్లము రసంబు ♦ మానసరామా.

తా॥ జలము కషాయరసమున్ను,భూమి మధురరసమున్ను ఆకాశము కటురసమున్ను, అగ్ని తీక్ష్ణరసమున్ను, వాయువు ఆమ్లరసమున్నూ పంచతత్వములకు యీరసంబులు గలవని దెలియవలయునని భావము.

కం. అష్టాంగుళముల వాయువు।షష్టాంగుళ గగనజలము ♦ షోడశముండెన్
స్పష్టమై యగ్నినాలుగు।నిష్టచే యీక్షితికి పదియు ♦ నిజముగ రామా.

తా॥ వాయువు యెనిమిది అంగుళములు పరిమితి గలదనియును ఆకాశము ఆరుఅంగుళములు పరిమితి కలదనియును జలమునకు పదహారుఅంగుళములు పరిమితికలదనియు

అగ్నికినాలుగంగుళములు పరిమితి కలదనియును భూమిపదిఅంగుళములు పరిమితి కలదనియును దేహమందుయదార్థముగా గ్రహించుమని భావము.

కం. లోకమునఁనాల్గుభూమికిముక్కోణముయగ్నివట్రు ♦ మృదముఁనపవనం
ప్రాకటజలముకు నర్ధంఆకాశము వర్ణకార ♦ ఆత్మలోరామా. 81

తా॥ భూమికి నాలుగుకోణములనియును,అగ్నికి ముక్కోణమనియును వాయువుకు గుండ్రాకారమనియును ఉదకమునకు అర్ధచంద్రాకారమనియు ఆకాశమునకు సర్వవర్ణములు కలవనియును భుక్తిముక్తులనిచ్చునది అనియునుఆత్మలో దెలియవలయునని భా

కం. భూతత్వపగటిలాభము,రాత్రిందునజలమువాయు♦రక్షితముయగున్
ఖ్యాతిగ అగ్నిమృత్యువు।పాతకనుదహించుగగన ♦ పరమగురామా

తా॥ భూతత్వము పగటియందులాభమనియును రాత్రియందు జలతత్వము లాభమనియును, అగ్నితత్వము మృత్యువు కలుగజేయునదియును వాయుతత్వముక్షయమును గలుగజేయునదియును అకాశతత్వము దహించునదియును దెలియవలయునని భావము.

కం. యిలతత్వము భుదుడనియును
జలచెంద్రుడు అగ్నిరవియు ♦ కుజుమొదలయ్యెన్
నెలమిని వాయువు రాహును
బల్కెదవిను గురువుగగన ♦ భక్తితోరామా. 83

తా॥ భూతత్వము బుధుడనియునుసూర్యుడనియును, జలతత్వముచంద్రుడనియును శనిఅనియును, అగ్నితత్వము శుక్ర రవి కుజులు అంగారకులనియును వాయుతత్వము రాహుఅనియును ఆకాశతత్వము గురువనియు సర్వజ్ఞానవేత్తలుజెప్పుదురు వామదక్షిణములయందున్నారు దెలియవలయునని భావము.

కం. పృధ్విఆకాశమువాయువు।బుధులనుబల్కెదరు ♦ జలముఅగ్నినైదున్
యీదేహమయ్యెవీట్లచే।యీదేహమహాత్మ్మనెరుగు,యిలలోరామా

తా॥ పృధివి ఆకాశము వాయువు జలము అగ్నిమొదలగు పంచభూతములు గలవు వీట్లచే దేహము సృష్టింపబడినదని బుధులు వచించిరి గాన యీమాయా శరీరంబులను బొమ్మలను సృష్టిస్థితిలయంబుల చేయుచు యాడించు మాహాత్మ్యుండెవడో యీప్రపంచమునందు దెలసి ముక్తినొందగోరవలయునని భావము.

కం. యెముకలు మాంసము చర్మము
రోమములను నాడినైదు ♦ భూతత్వముగా
యీమహియోగుల చేతన్
ప్రేమతో జెప్పంగబడియె ♦ పేర్మితోరామా. 85

తా॥ ఎముకలు మాంసము చర్మము రోమములు నాడియని యైదున్నూభూతత్వమని యీభూమియందు యోగజ్ఞానులు ప్రీతిగా జెప్పిరనిభావము

కం. శోణితము శుక్లమూత్రం
ప్రాణములను వలనగలిగె ♦ మజ్జాలాలన్
గనుమీ యైదుగుణంబులు
మానులు జలతత్వమనిరి ♦ మానసరామా. 86

తా॥ శోణితము శుక్లము మూత్రము మజ్జ లాల అను నైదుగుణంబులు జలతత్వమని బ్రహ్మజ్ఞానులగు మునీశ్వరులచేత జెప్పబడెనని భావము

కం. ఆకలి దప్పిని నిద్రయు। దేహాంతియలస్యములను ♦ దగ్నితత్వం
లోకము నీజ్ఞానులచే।మక్కువతో జెప్పబడియె ♦మానసరామా.

తా॥ ఆకలి దప్పి నిద్ర కాంతి ఆలస్యము తేజస్సు అను నైదుగుణంబులు అగ్నితత్వమని బ్రహ్మజ్ఞానులు ప్రీతిచే జెప్పిరని భావము

కం. రాగద్వేషము భయమును
సిగ్గును మోహంబునైదు ♦ చిత్తమునందున్
గగతత్వ మనుచు బుధులున్
జగతిలో జెప్పంగబడియె ♦ జనులికరామా. 88

తా॥ రాగము ద్వేషము సిగ్గు భయము మోహము అను నైదును ఆకాశతత్వగుణంబులని యీప్రపంచమునందు మనుజులు జెప్పిరని భావము

కం. పరుగుట ముడిసంకోశము
విరివిగ సంభాషణంబు ♦ విహరించుటయున్
ధరవాయు తత్వమనియును
ఆర్యులు బల్కెదరు వినుము ♦ అవనిలోరామా. 89

తా॥ పరుగుట చలించుట కూర్చుండుట సంకోశము ప్రచారణము అను నైదు భూమియందు వాయుతత్వగుణంబులని పెద్దలుబలికిరని భావము

కం. లంబీజముచేతను యీ। కుంభినితలపంగవలయు ♦ కోరికదీరన్
నిబ్బరముగనాల్గంచులు।యీభూమితత్వమనిరి ♦ యిలలోరామా

తా॥ లం బీజముచేతను యీభూమిని ధ్యానింపవలయును తిన్నగా నాలుగుఅంచులు గలవు అధోగతిగాప్రచరించును జయలాభము గలుగజేయునని భావము

కం. వారుణ బీజంబులుమరి।కోరికతోదలపు మంచి ♦ కాంతియుకలదున్
అర్ధశ్చంద్రాకారము। మరువక జలతత్వమనిరి ♦ మానసరామా. 91

తా॥వం, వకారమను బీజంబుచేత జలతత్వమును ధ్యానింపవలయును అర్ధచంద్రాకారం టికాంతి కలదియును శుభ్ర త్వష్టము మొదలుగాగలవాటిని సహించుటయు జలమునం దుమునుగుటయు స్వాదువుకలదియు లాభముకలుగునదియు సమానముగా సంచరించునది యగునని భావము

కం. యీరంబీజము అగ్నిసర్వము।బహ్వన్నపాన ♦ సతత పాగ్ని
అరుణాకాంతిచే వెలయును।మరియును ముక్కోణమనిరి ♦ మానసరామా.

తా॥ రం, రకారము అగ్నితత్వముగా ధ్యానింపవలయును యీఅగ్నితత్వము త్రికో ణముగలదియును సూర్యకాంతిగా గలదియునుసమస్తము బహ్వన్నపాన భోక్తృత్వము ను అతిపాగ్ని గలదియు ఊర్ధ్వభాగముగా సంచరించునదియును నాశనము జేయునదియు నునగునని భావము

కం. వాయువు యంబీజంబై।నీయుడలను దలపువగ్గ ♦ లాకారముగా
కాయమున వాయుతత్వము।బాయక నెల్లపుడునుండు, భావ్యము రామా

తా॥ యం, యకారము వాయుతత్వముగా ధ్యానింపవలయును వాయువు గుండ్రి ముగాను దేహమునువిడువక యెల్లప్పుడు భోగములనిచ్చునదిగాను అడ్డముగా సంచరించు చుండునని భావము.

కం. గగనం హంబీజంబై ।నిగమధ్యానింపవలయు ♦ నిర్గుణమతిచే
సుగుణాత్ములుగగతత్వము।భగవంతునివలనయనిరి ♦ భక్తితో రామా.

తా॥ హం,హకారము ఆకాశతత్వముగా ధ్యానింపవలయును ఆకాశము నిరాకార మైనదియును నానావర్ణ కాంతులుగలదియును కాలజ్ఞానమును అణిమాద్యైశ్వర్యములు కలుగుననియును అంతటా నిండినదియు శ్రీపరాత్పరునివలన వుత్పత్తి అయినదని భక్తి పూ ర్వకముగా పెద్దలు బల్కిరని భావము

కం. యీతత్వముల జ్ఞానము।యేతత్వజ్ఞుండుచేత ♦ యేర్పడమయ్యెన్
ఆతత్వజ్ఞుని సరియగు। భూతత్వమునందు లేరు ♦ భువిలో రామా

తా॥ యీస్వరజ్ఞానతత్వములను యేస్వరజ్ఞాని తత్వజ్ఞుండుచే సృష్టింపబడెనో ఆస్వ ర తత్వజ్ఞానితో సాటి యీభూమియందు నెవ్వరు లేరనిభావము

కం. యెంచక యీతత్వములను।కొంచము వివరించితిని ♦ కోరియు నేనుణ
ఎంచితిని యింతవరకును।బెంచితి శతకంబుగాను ♦ బేర్మితో రామా.

తా॥ ఓజనులారా యీస్వరతత్వపంచకంబును కొద్దిగా తెలియపర్చితినిగాన యింత మట్టుకు విమర్శించి శతకము గావృద్ధిపరచి వ్రాసితిని క్షేమతో వినగలందులకు కోరి ప్రా ర్థన జేయుచున్నానని భావము

క. శాంత సుశమమునుసుగుణము।గాంతలయెడమాత్రుగానుగల్గిన నేమా
శాంతునకుపదేశముగుణ।వంతులువేదాంతమెల్ల ♦ గురితో రామా.97

తా॥ ఓర్పును యింద్రియనిగ్రహంబును మంచిగుణమున్నూ స్త్రీలను తల్లితో సమానముగావుండినటువంటి ఆయాఓర్పుగలిగిన మనుజులకు బ్రహ్మజ్ఞాన స్వరజ్ఞానముల మహాబుద్ధిమంతులగు గురువులు బోధింపుచున్నారని భావము

కం. యుపదేశముబొందకనీ।యుపమెరుగుటదుర్లభంబు ♦ యుర్వీస్థలిలో
కపటములువిడ చిదలచిన।బాపునుకలుషములుగురుషు ♦ భక్తితో రామా

తా॥ సద్గురువులు బోధించు బ్రహ్మజ్ఞానోపదేశంబును బొందనేరక తనచాతుర్యముచేత గ్రహించుటకు యెట్టివారికి సాధ్యంబుగానేరదు యేలనగా కుత్రిమగుణములు మొదలగునవి విడచి నిజభక్తితో శ్రీగురుమూర్తిని పూజించిన మహాపాతకములు సయితము గురుకటాక్షముచే నశించుచున్నవని భావము

కం. గురుపూజ జేయనేరని।నరునకుమోక్షంబులేదు ♦ నయముగవినుమీ
గురుపూజ జేసినేనియుపరమార్థము నొందుధరను ♦ భక్తితో రామా.

తా॥ ఆచార్యులను పూజించనిమనుజులకు ముక్తిమార్గము బాగుగారానేరదు గాన ఆచార్యులను భక్తితో నిత్యము త్రికరణశుద్ధిగా అర్చనవందనాదిపూజలొనర్చు మహానుభావుండు శాశ్వతమోక్షంబును బొందుచున్నాడనిభావము

కం. ఆచార్యు నరునిగమరి।నీచము జేయంగ గాదు ♦ నిజముగ వినుమీ
నీచము జేసినవారికి।దోషములనుబాపతరమె ♦ దుఃఖమురామా.100

తా॥ గురుమూర్తిని నరునిగాదలంచి చులకదనముజేయతగదు అట్లుచులకదనముజేయువారియొక్క పాపములు బోగొట్టుటకు బ్రహ్మేంద్రాదులకు సయితము సెక్యంబుగాదు మహారవురవాది నరకంబులు బొందుచు దుఃఖింపుచుండును సత్యముగావినుమని

కం. దేశికుడే దేవుండని।భాసురముగ నమ్మియున్న ♦ భవబంధములన్
ద్రోసియు వారిన్ బ్రోచును।ఆచార్యుడు ముఖ్యదైవ♦మవనిలోరామా

తా॥ గురుడు దేవుండని ముఖ్యముగా నమ్మియున్నమనుజునకు పాపములను త్రాళ్ళను త్రెంచబడి కూలద్రోయునట పాపములు హరించును అట్టిమనుజుని శ్రీపరాత్పరుడు రక్షించును శ్రీగురుడే ముఖ్యదైవమని భూమియందు నమ్మిభజించుమనిభావము

కం. కపటాత్ములు గురువరునీ
నెపములు యెన్నుదురు వారు ♦ నేరకభువిలో
చపలత్వ మణచి శరణను
పాపములను బాసిమోక్ష ♦ పరమగురామా. 102

తా॥ కుచ్ఛితమనుజులు ఆచార్యునికి తప్పులు లేకపోయినను తప్పులుకల్పించి చెప్పుచుందురు యిట్టివారు ఆచార్యుని మహిమ యీప్రపంచమునందు నెరుగజాలక బహుశ్రమలబాధలు పడుచుందురుగాన చెంచెలత్వమువీడి దేశికుని శ్రీపాదంబులు హృదయంబున నిల్పి భజించిన పాపంబులు నశించిశాశ్వతంబగు మోక్షంబుపొందుదురని భా॥

కం. నాలుగు శుశ్రూషణములు
మేలుగ గురుకు జేయువాడు ♦ మేదినిలోనన్
కాలుని బాధలు తొలగును
కీలుసుమీ ధరణిలోన ♦ కీర్తిగ రామా. 103

తా॥ అంగశుశ్రూష భావశుశ్రూష ఆత్మశుశ్రూష స్థానశుశ్రూష అను నాలుగు కలవు అంగశుశ్రూషయనగా గురునకు అభ్యంగస్నానాదులు జేయుట చరణసంవాహనాది శుశ్రూషలు జేయుట భావశుశ్రూషయనగా గురుడు భావమునందు కోరినవస్తువులను అడుగకమునుపే తెచ్చిసమర్పించుట ఆత్మశుశ్రూషయనగా గురుని తల్లితండ్రిదాతదైవము అని యెల్లప్పుడు ఆత్మయందు నమ్మి స్మరించి పూజించుట స్థానశుశ్రూషయనగా గురునింటకాచి పశుపుత్రధనధాన్యంబులు సంరక్షించి కాపాడుట యీనాలుగు శుశ్రూషలుచే గురుని సంతోషింపజేయుచున్నవానికి యమధర్మరాజు పెట్టుబాధలు అన్నినశించును యిదిమూలము యీకీలు తెలియని చదువులు నిరర్థకంబు యశస్సు భూమియందు నశించుచున్నదని భావము

కం. తనువును ధనమును గురునకు
వినయంబున ధారబోసి ♦ వేడ్కతో బోధన్
సయముగ దెలసినవారికి
మానులు నుతియించు మోక్ష ♦ మార్గము రామా. .104

తా॥ ఆత్మార్పణము ధనార్పణము ఆచార్యునకు భక్తితో జేసి యాతనివలన బోధనొందిన మహాత్మునకు సాటి యెవ్వరునులేరు గొప్పయగు యీబోధను గ్రహించినమనుజునకు మహనీయులగు మునీశ్వరులు కూడా స్తోత్రము జేసి అనందింపుచున్నారు వానినందరును సేవింపుచున్నారు పరమునకు త్రోవయిదియని భావము

కం. గురుకరుణ కటాక్షంబే పరిపూర్ణము బొందురిలను ♦ ప్రత్యక్షముగా
గురుకరుణ లేనివారికి| పరిపూర్ణము నెరుగలేరు ♦ పాపులు రామా.

తా॥ గురునియొక్క పూర్ణకృపాతిశయంబుచే పరిపూర్ణమును నిదర్శనముగా సేవింపవచ్చును గురునియొక్క కరుణలేనిపామరునకు పరిపూర్ణము యెరుగతరముగాదు గురునిందితులగుటచే పాపాత్ములని భావము

కం. దేశికుని పాదతీర్థము| కాశీగంగనుచు మదిని ♦ గొనవలె నెప్పుడున్
దేశికుని భుక్తిశేషము| ఆశలు దొలగించు మోక్ష ♦ అవనిలో రామా.

తా॥ గురునియొక్క పాదోదకము కాశీగంగ అనియును గురుభుక్తశేషము మహాప్రసాదమనియును మనస్సునందు దలంచి యెవ్వరు స్వీకరింపుచున్నారో వారికి యింద్రియ సంబంధంబులగు కోరికలు యిహమునందు నశింపుచున్నవి నిత్యసుఖానందంబగు మోక్షంబు నొందుదురని భావము

కం. పావనచరితుని నామము। కేవలము భజించి మోక్ష ♦ గతినొందుసుమీ
నీవిక పరిపూర్ణంబని। భావంబున నమ్మియుందు ♦ భక్తితొ రామా.

తా॥ పరమపావన కళ్యాణ గుణవిశేషములను భక్తులచే నుతింపబడ్డ పరాత్పరునియొక్క నామము నెవ్వరు ఆత్మయందు నిశ్చయముగా నెవరు ధ్యానింపుచున్నారో వారికి పరమపదము సూక్ష్మముగా బొందుదురు గాన నీవే పరిపూర్ణుడ మనియును పరిపూర్ణము నీవే యనియును హృదయమునందు భక్తితో నమ్ముమని భావము

కం. పరిపూర్ణ మెరిగి మునులు। స్మరియింతురు నిత్యమొప్పు సత్యము గానూ
ధరమూఢులు సత్యంబని మరిదలతురు దారుశిలలు ♦ మానసరామా.

తా॥ అచలమును గ్రహించి మహనీయులందరు నిర్గుణముచే సర్వకాల సర్వావస్థలయందు అభీష్టమును యదార్థముగా ధ్యానింపుచున్నారు యీ భూమియందు మూఢులు గనలేక కర్ర, రాయి రాగి మొదలగు వాటితో జేయబడిన ప్రతిమలను పూజింపుచున్నారు తెలియకని భావము

కం. జీవాత్మ రాములనూ। భావంబున నమ్మి నేను ♦ భక్తితొ శతకం
భావము మదినూహించుచి। జీవాత్ముల సాక్షిగాను ♦ జెప్పితి రామా

తా॥ జీవపరమాత్ములను హృదయమునందు నమ్మి మహాభక్తిచే యీశతకమును వ్రాసియున్నానయీ రెంటియొక్క భావము వూహచేసి యిచటజెప్పితిని మీరు మదిని వూహించి గ్రహించగలందులకు ప్రార్థన జేయుచున్నాడని భావము

కం. రామా రామా యనుచు। రాముని చరితంబు మదిని ♦ రంజితముగనూ
వేమారు నమ్మి వేడుచి। కామిత శుభ మోక్ష ఫలము ♦ కలుగును రామా

తా॥ శ్రీరామ శ్రీరామ శ్రీరామయని ఆ శ్రీరామనామము నోటబాడుచు వినుచు వుల్లంబున మహానందంబుచే మాటిమాటికి నీవు తప్ప నన్నురక్షించువారు లేరని నమ్మి ప్రార్థించు మహానుభావునికి కోరిన కోరికలను శుభములను యింకా ధర్మార్థ కామ మోక్షములలో యేదికావలయునో ఆరామనామము భక్తులకు నదియే నిచ్చుచుండును. ఆ రామనామముతో సరియగునది త్రిలోకములయందు లేదని భావము

క. యీశతక మెవరుయింపుతొ। వ్రాసిన చదివినను విన్న, రాముడు దయతో
దాసుల వలె బ్రోచును । శ్రీవాసిగ శిరిసంపదలను ♦ వచ్చును రామా

తా॥ యీశతకమును యేమనుజులు ప్రీతితో వ్రాసినను చదివినను విన్నను ఆ శ్రీరామపరబ్రహ్మమూర్తి యగు రాముడు కృపతో భక్తులను యేప్రకారముగా రక్షింపుచున్నాడో ఆప్రకారముగా రక్షింపుచున్నాడు శ్రీ సీతా మహాలక్ష్మి ధనధాన్యసంపదలను తప్పక యిచ్చుచున్నదని భావము.

ఓఆర్యులారా! యీశతకమును కడవరకు చదివి యిందుల తాత్పర్యంబు చక్కగా గ్రహించి నేను చదువులేని మూఢ జనుడను గాన మీపిల్లలు బల్కు అపశబ్దంబులకు మీరు సంతసించు చందంబున నేబల్కిన అపశబ్దంబులు శుశబ్దంబులుగా గ్రహించి మన్నించగలందులకు ప్రార్థన జేయుచున్నాడను గనుక యీప్రపంచమునందు అనేకులు వేదవేత్తలు గలరు వారలలో కొందరు కుటిలవేదాంతులు గలరు వారల స్వాభావికంబు యెట్లనగా.

«చ తెలివియొకింత లేని యెడతృప్పుడనై కరిభంగి సర్వముఁ। దెలిసితినంచు గర్వితమతిఁ విహరించితి తొల్లియిప్పుడుజ్వలమతులైన పండితుల సన్నిధి నించుక భోదశాలినై। తెలియనివాడనై మెలగితిఁ గతమయ్యె నితాంతగర్వముఁ"

అను నీతి సంగ్రహములో చెప్పిన చొప్పున నాకు తెలియకపోయినను తెలిసినట్టుగా మదించిన యేనుగుభంగి ఇదివరకు గర్వించితిని యిప్పుడు నిర్మల జ్ఞానవంతులగు పండితోత్తములచేత జేరి సర్వము తెలిసినవాడనైనను యేమియు తెలియనివాడనై మిక్కిలి అణకువగలిగి గర్వమును పోగొట్టుకుని భాగవతులకైంకర్యము జేయుచున్నాడను. యీలాగునే కుటిలవేదాంతులు ప్రవర్తింపుచు గర్వించి మాకంటె గొప్పవారు లేరనియును ధనవంతులమనియును కులవంతులమనియును అష్టమద గర్వంబులుగలిగి పెద్దలచెంత జేరి లేనిపోని వికటప్రశ్నలు ప్రయోగించి వారుయెంతగొప్పవారైనను వారల నిందించి దూషణజేయుదురట. యిట్టిదుర్మార్గులు యింకా అనేకులుగలరు. దెల్పెదను యెట్లనిన కొంతవరకు గురువుదగ్గిరకు జేరి శుశ్రూషలు బహుచక్కగా జేసి వారలవద్ద భావమంతయు గ్రహించి అంతటనుంచి గురుదరిశనము జేయకపోవడమున్నూ గురునిజూచినయడల తప్పుత్రోవలు ద్రొక్కుటయును గురువును దూషణజేయుటయును యిట్టిగుణములు గలిగినవారలను కపటవేదాంతులని ఆర్యులుబలుకుదురు యింకా కొందరుస్త్రీలు గురువులదగ్గిరకు జేరి సద్గురూపదేశంబుబొంది కొంతవరకు పూజలుగావించి కపటవినయంబులు జూపుచు తుదకు యివియన్నియు వ్యర్థంబని అజ్ఞానంబగు అంధకారంబున మునిగి గురుపెద్దల దూషింపుచు ఘోరమగు

రౌరవాదిమహానరకంబునబడిదుఃఖింపుచు అనేకవేలజన్మంబులు యెత్తుచు జచ్చుచు మోక్షంబులేక తల్లడిల్లుచుందురు గనుక దుర్గుణంబులువదలి సద్గుణవంతులగు పరమభాగవతోత్తముల చెంతజేరి సమస్తసంగత్వములను విడచి నిజగురుసాంప్రదాయంబుచే ముక్తి బొందగలరు గాన ఓసద్గురువులారా మీపాదపద్మములకు అనేకద్దాసోహములు నామొరాలకించుడీ బ్రహ్మహత్యాది మహాపాతకములుజేయు స్వపచ కిరాతకులసైతము తమ్ములజేరి ఒకగడియ యాశ్రయించి మీదయకు పాత్రులమని యన్నమాత్రంబున వారలకు బ్రహ్మజ్ఞానోపదేశము జేయుచున్నారు యింతకు ద్రవ్యాపేక్షచేత జేసినారేమోయనినా యీదుర్మార్గశిష్యులకు ద్రవ్యములేదు ఒకవేళయుండినను గురువునకు ఒకపూటకైనను బత్యముయిచ్చువారుకారు ధనముకొరకు యనుకొనినను ధనముఅసలేలేదు గొప్పకొరకు యీదుర్మార్గులకు వుపదేసించినను జీవహత్యాదిపాతకములు జేయుటజూచి లోకులు గురువులను నిదింతురు గొప్పకొరకు యనుకొనినను గొప్పయనునది యెంతమాత్రములేదు శుశ్రూషలుకొరకు వుపదేసించినారేమోయంటె దేహాభిమానమున్నూ మతాభిమానమున్నూ గలిగి బాత్రిగా జేయడంలేదు యెందువిచారించినను మీకులాభక్షేమంబులులేవు॥ శ్లో॥ శిష్యపాపం గురుర్వ్రజేత్ అను నీతిశాస్త్రములో చెప్పినచొప్పున శిష్యులుజేయుపాపము గురుండు అనుభవించుచున్నాడు గాన యీభూమియందుగల గురువులు శిష్యులుజేయుపాపమును అనుభవించడముతప్ప వేరేమోక్షము బొందువారు ఒక్కరులేరని దృఢముగా జెప్పగలను ఓఆర్యులారా అనేకసంవత్సరములు సద్గురువుల పంచలుగాచి క్షుధ తృష్టములు శుఖనిద్రలులేక శ్రమపడి సంపాదించిన పరవస్తువును పాపులపాలుజేసి వారిపాపంబులు మీరేలమూటగట్టుకొనుచున్నారు లోకనిందలు మీరెందుకు బొందెదరు బాగావిచారించిదెలియుడీ శిష్యుడు కుత్రిమవుపదేశమునుబొందిసంచితకర్మంబులను మహాపాతకములు గురుడుబొందునని సంతసింపుచుండును యెట్టిశిష్యుల పాపంబులు గురువుయనుభవించునో వినుము శాంతశమదమాదిగుణంబులుగలిగినటువంటిన్ని సత్యశౌచకర్మంబులు గలిగినటువంటిన్ని నిర్మలజ్ఞాననిష్ఠచే గురుదైవంబని హృదయంబుననమ్మి నిత్యము పూజ

జేయువానికిన్ని సుఖదుఃఖములయందు మోదభేదంబులు లేనటువంటిన్ని తత్వజ్ఞానమందు శ్రద్ధగలిగినటువంటిన్ని పరోపకారములందు ప్రీతి గలిగినటువంటిన్ని సద్భక్తివంతులగు శిష్యులయొక్క కర్మదోషంబులు గురువనుభవించునుగాని తక్కినవారు దోషంబులు ఆచార్యులెట్లు అనుభవించును? ఆచార్యులు చెప్పెడిమాటలు తప్పని మారుమాటచెప్పెడివాడున్నూ గురువును అవమానించువాడున్నూ గురుద్రోహము జేయువాడున్నూ గురుతల్పగమనము జేసినవాడున్నూ గురువుకంటె ముందు భుజించువాడున్నూ గురుహత్య జేసినవాడున్నూ గురువుతో అసత్యము జెప్పినవాడున్నూ శరణుజొచ్చినవానిని శత్రువు నొప్పగించువాడున్నూ దీనులబాధించువాడున్నూ దరిద్రులసొమ్ము దోచుకున్నవాడున్నూ పెద్దలను దూషించువాడున్నూ పెంకెలను భూషించువాడున్నూ భగవన్నామస్మరణ జేయనివాడున్నూ తల్లిదండ్రులను తల్లడిపెట్టువాడున్నూ పరస్త్రీగమనము జేయువాడున్నూ పతివ్రతను భంగపెట్టువాడును పాపకార్యములు నాచరించువాడును అంకులాండ్రను రక్షించువాడును పరులసొమ్ము నపహరించువాడును వేదముల నిందించువాడును దుర్జన సాంగత్యము జేయువాడును దురాచారము నవలంబించువాడును దుర్మతములలో బ్రవేశించువాడును దుష్టుల గొనియాడువాడును పరుల వంచించ బ్రయత్నించువాడును క్రూరత్వములు జేయువాడును నపుంసకుడుగానుండి వివాహము జేసుకొనువాడును పరులకుటుంబమును కూలద్రోయువాడును అసత్య అప్రమాణములు జేయువాడును భక్తులమనస్సు నొప్పించువాడును భగవంతుని నిందించువాడును కట్టుకున్న భార్యను చూడక రంకుముండల రాగభోగములనుభవించువాడును బిక్షుకుల శిక్షించువాడును బిక్షమువేయక భక్షించువాడును కుట్రము జేయువాడును వ్యభిచరించుదాని సొమ్ముతో జీవించువాడును పరోపకారము దెలియనివాడును మద్యపానము జేయువాడును ధర్మకార్యమునకు వాగ్దానము జేసి తప్పినవాడును గోహత్య జేసినవాడును గోవులను బాధించువాడును యిట్టి బ్రహ్మహత్య మహాపాతకములు జేయువారియొక్క పాపంబులు వారున్నూ వారువంశమునందుండు యేడుతరములవారు కూడా నరకకూపమునందుబడి యనేక శ్రమలుబొందుచు

దుఃఖింపుచుందురు యిట్టిక్రూరుల స్పర్శతగులుటచేత సత్పురుషులకున్న యితమ్ము దోషమువచ్చుననుటకు సందియములేదు గాన పాపకార్యముల జేయువారలను వుచ్చరించతగదు ఓసద్గురుభక్తులారా ముముక్షులగువారికి ముఖ్యముగా మూడు శ్రద్ధలు గలిగియుండవలయును పరమాచార్యునియందును యిష్టదైవమునందును తత్వార్థములయందును శ్రద్ధగలిగి యుండవలయును పరమాచార్యునియందు శ్రద్ధపరమజ్ఞానమునకుసాధకము యిష్టదైవమునందు శ్రద్ధాపాపవిముక్తిసాధకము తత్వార్థములయందు శ్రద్ధ సంశయవిచ్ఛిత్తిసాధకము కాబట్టి శ్రద్ధలేనివానికి సుజ్ఞానములభ్యముకాదు ఋతువుగాని కన్యకు గర్భాదానముకానట్లు శ్రద్ధహీనునికి పరమార్థము మనస్సులో పట్టదు శ్రద్ధయే ఋతువనియును నుపదేశమె వీర్యమనియును జ్ఞానమె గర్భమనియును ఆనందమె శిశువనియును పెద్దలుబలుకుదురు. శ్రద్ధలేనివానికి ఆచార్యుల అనుగ్రహంలేక శ్రవణాదులు ఫలింపవు ఓసుజనులారా యీసంసారంబను గాఢాంధకారంబను మాయలోజిక్కినుండుమానవులకు విషయములు తేళ్ళుగాను యింద్రియములు పాములుగాను కామక్రోధాదులు పెద్దపులులుగాను సంకల్ప వికల్పములు శింహ్వాములుగాను అహంకార మమకారములు యేనుగులుగాను దురభిమాన వికారములు అడవిపందులుగాను కోరికలు రేచుకుక్కలుగాను అజ్ఞానము గాఢాంధకారముగాను పరిణమించి యెల్లప్పుడు మనుజులను పీడింపుచున్నవి యివివిడచి సద్గురువుల నాశ్రయించి మోక్షంబును బొందగలందులకు కోరుచున్నాడను. మరియును చవటినేల విత్తనములున్ను సముద్రమునందు గురిశిన వరషమున్ను అపాత్రునియందు వినియోగించిన దానమున్నూ గ్రుడ్డివానిచేతనుంచిన అద్దమున్నూ జెవిటివానియెదుటను బాడిన సంగీతమున్నూ వ్యాధిగ్రస్తునకు బెట్టిన మృష్టాన్నమున్నూ లుబ్ధునకు బోధించిన ధర్మోపదేశమున్నూ యేప్రకారముగా నిష్ఫలమో ఆప్రకారముగా భక్తిలేని మూఢులకు తీర్థయాత్రలున్నూ వ్రతక్రతువులున్నూ నిష్ఫలమని దెలియుము. గనుక భక్తివైరాగ్యములు బ్రహ్మజ్ఞానులకు ముఖ్యముగా వుండవలయును. శ్రీ శ్రీ శ్రీ

ఇయ్యది శ్రీరామదాస ప్రణీతంబైన

సుజనప్రార్థనసమాప్తము.

సహాయుల పేళ్లు.

1. చిక్కాల జానకిరామయ్యగారు అయినాపురం
2. సానబోయిన సత్తిరెడ్డి డిటో
3. పసగాడి అప్పన్న డిటో
4. గెద్దాడ తాతయ్య శీతారామపురం
5. గుబ్బల అక్కయ్య డిటో